

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 08, ఏప్రిల్ 2024 పేజీలు: 04



# విభిన్న మతాలకు నిలయం భారతదేశం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

**పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 07:**

సర్వ మతాలకు నిలయం భారతదేశమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ముస్లిం సోదరులకు ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తర్ విందులో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ హనుమాండ్ల.ఝాన్సీ రాజేందర్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. హైదరాబాదులోని హిమాయత్ సాగర్ చెరువు నిర్మాణం పూర్తి అయిన తర్వాత ప్రారంభించే సందర్భంగా హిమాయత్ సాగర్ నిర్మాణకర్త ఉస్మాన్ అలీ ఖాన్ చెరువులో కొంత దానా ను చేపల కొరకు విడిచిపెట్టారని, ఈ సందర్భంగా చెరువులో ఉన్న అన్ని రకాల చేపలు సంతోషంతో వచ్చి ఆహారాన్ని స్వీకరించాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఆహరం కొరకు చెరువులో ఏ ఒక్క చేప కూడా మరో చేపపై దాడులు చేసుకోలేదని చెరువులో అన్ని రకాల చేపలున్నట్లే అలాగే భారతదేశం సర్వ మతాలు కలిగిన దేశమని ఎమ్మెల్యే అన్నారు. మిగతా 2లో..

## భానుడి ప్రతాపంతో భగ్గుమన్న

# నల్లమల్ల

- అమ్రాబాద్ టైగర్ రిజర్వులో వందలాది హెక్టార్లు దగ్ధం
- అదుపు చేసేందుకు అటవీశాఖ, సిబ్బంది యత్నం
- వేసవి వచ్చిందంటే అటవీశాఖ అధికారులకు టెన్షన్..
- మంటలను ఆర్పేందుకు ఫైర్ ప్రొడక్షన్ సిబ్బంది..



వివరాలు 02లో..



## వరంగల్ స్థానంపై

# సీఎం నజర్

## అభిప్రాయ బేధాలు పక్కన పెట్టాల్సిందే

- అలసత్వం వహిస్తే మొదటికే మోసం
- పార్టీ, ప్రభుత్వ ప్రయోజనాలకే కావ్యకు టికెట్
- రాహుల్‌ను ప్రధాని చేయడమే లక్ష్యం..
- ఆ దిశగా ఎక్కువ సీట్లలో కాంగ్రెస్ గెలవాలి
- నాయకులకు దిశానిర్దేశం!
- ఎన్నికల వ్యూహంపై కీలక సమావేశం
- ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు హాజరు

2లో



నేటి ఫోకస్ న్యూస్

సోమవారం 08, ఏప్రిల్ 2024



# విభిన్న మతాలకు నిలయం భారతదేశం

(మొదటిపేజీ తరువాయి..)

మతాలు ప్రాంతాలు వేరైనా ఒకే కుటుంబంలో అన్న తమ్ముళ్ల అనుబంధంతో ఉండడమే మన భారతదేశం యొక్క సంస్కృ తి అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, వివిద మండల పార్టీల నేతలు నిరంజన్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, కాకిరాల.హరిప్రసాదరావు, పులి.గణేష్, సురేష్ నాయక్, ఎర్రబెల్లి.రాఘవరావు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# భానుడి ప్రతాపంతో భగ్గుమన్న నల్లమల్ల

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ ఏప్రిల్ 7:

వేసవికాలం వచ్చిందంటే చాలు ఫారెస్ట్ అధికారులకు సిబ్బందికి కంటిమీద కునుకు లేకుండా పోతుంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో ఎక్కడ అడవి తగలబడి పోతుందోమన్న టెన్షన్ మొదలవుతుంది. శనివారం అర్ధరాత్రి మన్ననూర్ వెస్ట్ బీట్ తాళ్లచెల్క గుండం ఏరియా లో అకస్మాత్తుగా మంటలు చెల్లరేకడంతో విషయం తెలుసుకున్న అటవీశాఖ సిబ్బంది సంబంధిత జిల్లా అధికారి రోహిత్ గోపిడికి సమాచారం అందించడం జరిగింది. తక్షణమే అటవీశాఖ సిబ్బంది ఫైర్ ప్రొడక్షన్‌తో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేందుకు అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది. దాదాపు రెండు గంటల పాటు మంటలను అర్పించుకు ఫైర్ ప్రొడక్షన్ సిబ్బందితో పోరాటపటిమంగా చేదించి చివరికి మంటలను ఆర్పేయడం జరిగింది. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని అటవీశాఖ అధికారులు అడవి తగలబడకుండా పకడిబందీ ఊహలతో ముందుకు సాగుతారు. అయినప్పటికీ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా విశాలమైంది కావడం పట్ల ఎక్కడ ఎప్పుడు ఎలాంటి సంఘటనలు జరుగుతాయో అన్న కోణంలో అటవీశాఖ అధికారులు ముందుంటారు. వందల ఎక్టార్లు అడవి కార్చిచ్చులు తగలబడి పోయింది.

## వేసవికాలం వచ్చిందంటే అటవీ శాఖకి టెన్షన్ టెన్షన్..

వేసవికాలం సమీపిస్తుందంటే అటవీ శాఖ అధికారులకు సిబ్బందికి ఓ సవాల్‌గా ఉంటుంది. విస్తీర్ణమైన అటవీ ప్రాంతం ఉండడం పట్ల ఎక్కడ ఎప్పుడు ఫైర్ చోటు చేసుకుంటుందో తెలియక అటవీశాఖ అధికారులకు టెన్షన్ టెన్షన్‌గా ఉంటుంది. అయినప్పటికీ అడవి తగలపడకుండా వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఫైర్ ప్రొడక్షన్ స్పెషల్ టీమ్స్ ద్వారా అడవి తగలబడకుండా పకడ్బందీ ప్రణాళికలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కూడా నల్లమల్ల అభయారణ్యంలో అక్కడక్కడ కార్చిచ్చుతో మంటలు చిల్లర పట్ల అట్టి మంటలను ఆర్పేందుకు అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి కంటిమీద కునుకు లేకుండా పోతుంది. శనివారం సంభవించిన కార్చిచ్చు మంటలను ఆర్పేందుకు అటవీశాఖ అధికారులు అనేక ప్రయత్నాలు చేసి మంటలను ఆరిపారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు ఆదిత్య, ఈశ్వర్, బీట్ ఆఫీసర్స్ మధు, హనుమంతు, కార్తీక్ బెస్ క్యాంప్ సిబ్బంది, అటవీ శాఖ రిస్కు టీమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ స్థానంపై సీఎం నజర్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్) -ఏప్రిల్ 07:



వరంగల్ ఎంపీ స్థానం పైన రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కేంద్రీకరించారు. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న తాజా పరిస్థితి, సర్వే రిపోర్టులు, విపక్షాల స్థితిగతులను వివరించి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేసేందుకు అవసరమైన వ్యూహాన్ని రచించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆదివారం వరంగల్ లోక్‌సభ పరిధిలోని ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులతో ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ముందుగా నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకుల అభిప్రాయాలు తెలుసుకున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితి, ముఖ్యంగా ప్రధానమైన ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. బీజేపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి వెళ్లిన అరూరి రమేశ్‌కు ఉన్న అనుకూల, ప్రతికూల అంశాలపై చర్చించారు. రమేశ్ బరిలో ఉంటున్నందున బీఆర్ఎస్ పై ఏ మేరకు ప్రభావం పడుతోందనే చర్చ సాగినట్టు సమాచారం. బీఆర్ఎస్ అభ్యర్థిని ఇంకా ఎంపిక చేయనందున ఎవరి వైపు ఆ పార్టీ అధిష్ఠానం మొగ్గుచూపే అవకాశం ఉందనే అంశాలు ఆరా తీశారని సమాచారం. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె డాక్టర్ కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కాంగ్రెస్‌లో, అటు బీఆర్ఎస్ నెలకొన్న తాజా పరిస్థితిని ఆరా తీశారని తెలిసింది. కడియం కావ్యను అభ్యర్థిగా నిర్ణయించాల్సిన పరిస్థితులను ఒక మేరకు వివరించి, పార్టీ, ప్రభుత్వ ప్రయోజనాల కోసమే ఈ చర్య తీసుకున్నట్లు నేతలకు వివరించారని సమాచారం. కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శ్రమించి, టికెట్ ఆశించిన దొమ్మాటి సాంబయ్య లాంటి వాళ్ళను నచ్చచెప్పినట్లు చెబుతున్నారు. పార్టీ సముచిత స్థానం ఇస్తుందని సీఎం హామీ ఇచ్చారని తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ ఎంపీ సీట్లు గెలుచుకోవాల్సిన అవసరం ఉందని, రాహుల్‌ను ప్రధాని చేయాలనే పట్టుదలతో పనిచేయాలని సూచించారు. విభేదాలకు, అసంతృప్తులకు, అసమ్మతికి తావివ్వకుండా ఫలితాలు వచ్చే వరకు కలిసికట్టుగా శ్రమించాలని సూచించినట్టుగా చెబుతున్నారు. వరంగల్ ఎంపీ సీటులో ఏకపక్షంగా విజయం సాధిస్తామని, ఈ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానల్లో మన ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నందున విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో గెలుపు మనదేనని అలక్ష్యం చేయకూడదని, కలిసి కట్టుగా పనిచేయాలని సూచించినట్లుగా సమాచారం. ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీలోని ముఖ్యనాయకులు, ఎంపీ టికెట్ ఆశించి భంగపడినవారిలో ఎలాంటి అభిప్రాయాలున్నప్పటికీ వాటిని పక్కకుపెట్టి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఎంపీ అభ్యర్థి కావ్యను గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో చేపట్టనున్న కార్యాచరణ, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులకు బాధ్యతల కేటాయింపు తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్, వరంగల్ వెస్ట్, పాలకుర్తి, భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్వినిరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజుతో పాటు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్, బొడ్డు సునీత, వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి నమ్మిండ్ల శ్రీనివాస్, డాక్టర్ రియాజ్ పాల్గొన్నారు.

# అల్లునిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన అత్తమామలు

- సంతోష్‌రెడ్డి మరణానికి భార్యపై అనుమానమే కారణం?
- 60శాతం కాలిన సంతోష్ రెడ్డి శరీరం
- అచ్చంపేటలో ప్రాథమిక చికిత్స.. గాంధీలో కన్నుమూత
- పలు కోణాల్లో దర్యాప్తు చేపడుతున్న పోలీసులు





ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 7:

తన కూతురును అనుమానించడంపై అత్తమామలు అల్లుడు పై పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతో 60 శాతం కు పైబడి కాలిపోవడం జరిగిందని వైద్యులు తెలిపారు. అందుకు సంబంధించిన అచ్చంపేట ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం గోదాల గ్రామానికి చెందిన వావిలాల సుభాష్ రెడ్డి 35 అనే వ్యక్తి అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో తన అత్తగారి ఇంటి దగ్గరికి రావడం జరిగింది. సుభాష్ రెడ్డి తన భార్య లోహితపై ఎప్పుడు అనుమానంతో గొడవ చేస్తుండడంతో అత్తమామలు భరిం చలేక ఆదివారం సుభాష్ రెడ్డి ఇంట్లో ఒక్క డు ఉన్న సమయంలో ఒంటిపై పెట్రోల్ పో సి అంటించడం జరిగిందని మృతుడు అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మీడియాకు తెలిపారు. దీనికం తటికీ కారణం నా భార్య వేరే వ్యక్తితో అక్ర మ సంబంధం పెట్టుకోవడం వల్ల నాతోటి ఎప్పుడు సంతోషంగా ఉండకపోవడం పట్ల నా భార్యతో పాటు అత్తమామలు ఎప్పుడు చూసినా గొడవకు దిగేవారని తెలిపారు. ఆదివారం సుభాష్ రెడ్డి ఒళ్లంతా కాలిపోవడం గమనించి చుట్టుపక్కల వాళ్ళు తక్షణమే 108 అంబులెన్స్ ద్వారా అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం సుభాష్ రెడ్డి 60% కాలిపోవడం పట్ల వైద్యులు హైదరాబాద్కు రిఫర్ చేయడం జరిగింది. తక్షణమే హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందడం జరిగింది అని వైద్యులు నిర్ధారించారు. ఇట్టి విషయంపై మృతుడు కుటుంబ సభ్యులు అచ్చంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రాములు తెలిపారు.

# బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించుకుందాం

## పట్టణ అధ్యక్షులు బచ్చు రాము




వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని పట్టణ అధ్యక్షులు బచ్చు రాము పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి మహిళా మోర్చా నాయకురాలు పద్మమ్మ పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ బసవరాజు లు టీచర్స్ కాలనీలోని విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ లాబర్ది సంపర్క అభియాన్ క్రింద నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ స్టిక్కర్ ను ప్రతి ఇంటి పై అంటించి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని కోరారు. మహిళల రక్షణకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి పీఎం సూర్యా ఘర్ బిజిలి యోజన పథకాల లబ్ధిదారుడు మోహన్ రావు ఇంటికి వెళ్లి సోలార్ ప్లాంట్ సామర్థ్యం వివరాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటి పై 3 %ఎష% సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ బిగించాలంటే 217000 రూపాయల వ్యయం అవుతుందని కానీ 40% సబ్సిడీ పోను 154000కే కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 18 కులవృత్తులకు మంజూరు చేసిన 2000 మంది కుటుంబాలను కలిసి దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.



# బిఆర్ఎస్ కౌన్సిలర్‌ల సస్పెన్షన్

## పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్




వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన నలుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్లను సస్పెండ్ చేస్తున్నట్లు పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 28వ వార్డుకు చెందిన మంజుల గోపాల్ యాదవ్, 12వ వార్డుకు చెందిన అలివేలు గోపాల్ యాదవ్, ఐదవ వార్డ్ కౌన్సిలర్ మెగావత్ శాంతి రమేష్ నాయక్, 27వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మలను పార్టీ నుంచి క్రమశిక్షణ ఉల్లంఘన కింద సస్పెండ్ చేశామన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భూ సుపోసన కోసం కృషి చేద్దాం!



పర్యావరణ ప్రేమికుల ప్రతిజ్ఞ



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షిస్తూ భూ సుపోసన కోసం కృషి చేద్దామని పర్యావరణ ప్రేమికులు ప్రతిజ్ఞ చేశారు. గ్రామ భారతి, పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అకాడమీ హాల్ లో హరిత ఘర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దూరదర్శన్ ప్రతినిధి సీనియర్ జర్నలిస్ట్ బాలస్వామి మల్యాల అధ్యక్షత వహించారు. కాగా గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షులు సూర్య కళ సహాయ వ్యవసాయ సంచాలకులు హుస్సేన్ బాబు, పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్తా, పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ్ ప్రముఖ్ శ్రీనివాస్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధుకర్ స్వామి, అనూస్ అకాడమీ వ్యవస్థాపకురాలు అరుణ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య కళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి, పెరటి తోటల పెంపకానికి, భూ సుపోసన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. హుస్సేన్ బాబు మాట్లాడుతూ వాన నీటి సంరక్షణ అవశ్యకతను వివరించారు. సోలార్ పవర్ ను ఉపయోగించుకునే విధానం గురించి నీటిని నిల్వ చేసుకునే పద్ధతుల గురించి పొదుపుగా నీటిని వాడడం గురించి ఇంట్లో వ్యర్థాలతో సేంద్రీయ ఎరువు తయారు చేసుకునే విషయం గురించి కూలంకషంగా వివరించారు. పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్లాస్టిక్ నిషేధం కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పర్యావరణాన్ని ఎలా పరిరక్షించుకోవాలో సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షకులు, కవి జనజ్వాల, గాయకులు ఎంఏ. సత్తార్, శ్రీనివాస్, రవి సాగర్, భాస్కర్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొమిరెడ్డి కృపాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు




వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ బొమిరెడ్డి కృపాకర్ రెడ్డి 70వ జన్మదిన వేడుకలను ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల వ్యవసాయ అధికారులు బంధుమిత్రులు సన్నిహితులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక రంజాన్

## ఇఫ్తార్ విందులో పాల్గొన్నఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నేటి ఫోకస్ న్యూస్ ,మల్లాపూర్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ డివిజన్ పరిధిలో గ్రీన్ హిల్స్ కాలనీలో ఎండి అల్తాఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో స్థానిక కార్పొరేటర్ ఖండాల దేవేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో నాయకులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణము నిరుద్యోగుల సంక్షేమసంఘం జిల్లానూతన కార్యవర్గం ఎన్నిక



ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, బామిని రఘుపతి : నిరుద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల పరిధిలోని అంకేనపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నిరుద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పి.రవీందర్,ఉపాధ్యక్షుడిగా భగవాన్ రావు,ప్రధాన కార్యదర్శిగా గొల్ల రాములు,వర్కింగ్ ప్రసిడెంట్ గా శివరాజ్ పాటిల్, సంయుక్త కార్యదర్శిగా పి మల్లేశం,కోశాధికారిగా శివప్రసాద్, జాయింట్ సెక్రెటరీ గురు పాదం సభ్యులుగా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశంలో బి శ్రీశైలం ఆర్ రాజు పి మల్లేశం ఎం మోహన్ పి రంజిత్ రెడ్డి జి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ.. ప్రవేట్ రంగంలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే వచ్చేలా కృషి చేస్తామన్నారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు కాకుండా,స్థానికేతరులకు ఉద్యోగాలు ఇస్తూ, స్థానికులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. జిల్లాలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు చేసిన స్థానికులకు ఉద్యోగాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటుచేసి స్థానిక యువకులకు నైపుణ్యం పెంపొందించి తగు పరిశ్రమంలో ఉపాధి కల్పించాలని నిరుద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు రవీందర్ తెలియచేశారు

# ఉగాది శ్రీరామ నవమి పండుగలు ఘనంగా నిర్వహించాలి...

### సీతారాంపురం శివ పంచయతాన్ ఆలయ వార్షిక సమావేశంలో పాల్గొన్న జంపన్న ప్రతాప్, పాండు యాదవ్.



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** ఆలయ కమిటీ సభ్యులు రానున్న ఉగాది శ్రీ రామ నవమి పండుగలను ఘనంగా భక్తి శ్రద్ధలతో  నిర్వహించాలని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డులోనీ సీతారాంపురంలో గల శివ పంచయతన్ ఆంజనేయ స్వామి ఆలయం వార్షిక సమావేశాలు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, బోర్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ ల అధ్వర్యంలో లో ఆదివారం  ఆలయంలో జరిగాయి. ఈ నేపథ్యంలో లో ఆలయంలో నెలకొన్న పలు సమస్యలపైన, ఆలయ అభివృద్ధి పైన, నూతన కార్యవర్గం ఏర్పాటు విషయాల పైన సమావేశంలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా  జంపన్న ప్రతాప్  పాండు యాదవు లు ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు సలహాలను సూచించారు. ఈనేపథ్యంలో వారు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కి దాతలు ముందుకు రావాలని, ఆలయ అభివృద్ధిలో స్థానిక కాలనీ వసూలు సహకరం తీసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కంటోన్మెంట్ ఉపఎన్నికల తరువాత నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా సేవ భావంతో సేవచేయలనుకున్న భక్తులు ముందుకు రావాలని అన్నారు. రానున్న ఉగాది శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిరచించడానికి ఏర్పాటు చేయాలని ప్రస్తుత కమిటీ సభ్యులకు సూచించారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒకరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలాద్రి, సుధాకర్ రావు, శంకరయ్య, కృష్ణ, నాగభూషణం, గోవర్ధన్, స్వరూప, గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరు జుగుప్సాకరం

**మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక సరికాదు**

**ఎమ్మెల్యే మేఘారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిల వర్గ పోరుతో నిలిచిన అభివృద్ధి**

**కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు తమ పదవులకు రాజీనామా చేయాలి**

**రాజకీయాలు పక్కన పెట్టి రోడ్ల వెడల్పు పై దృష్టి సారించాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: ఇటీవల చోటు చేసుకున్న మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక జుగుప్సాకరంగా ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నూరు రవీందర్ లు ఆక్షేపించారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో మీడియా ఇన్చార్జి పెద్ది రాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు మాసాలుగా చైర్మన్, వైస్ చైర్మన్ మార్పు విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు విలువలు లేని రాజకీయాలకు పాల్పడ్డారని విమర్శించారు. రెండు పర్యాయాలు అధికార పార్టీలో పదవులు వెలగబెట్టి అధికారం పోగానే అధికార కాంగ్రెస్ లో చేరి తిరిగి పదవులు అధిష్టించడం చూస్తుంటే రాజకీయాలపై విరక్తి కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డిలు ఒకే పార్టీలో ఉంటూ వేర్వేరు కార్యక్రమాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలను అయోమయానికి గురి చేయడంతో పాటు అభివృద్ధికి దోహదం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రోడ్ల విస్తరణ మధ్యలో ఆగిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏమాత్రం రోడ్ల విస్తరణ పై దృష్టి సారించడం లేదని మండిపడ్డారు. అభివృద్ధిని పక్కకు పెట్టి ఎమ్మెల్యే మేఘారెడ్డి, చిన్నారెడ్డిలు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలను తమ పార్టీలో చేర్చుకునేందుకు పోటాపోటీ యుద్ధం చేస్తున్నారని మండిపడ్డారు. ఏ పార్టీలో ప్రజా ప్రతినిధిగా ఎదుగుతారో అదే పార్టీలో పూర్తి కాలం పనిచేయాలని లేదంటే పదవికి రాజీనామా చేసి మరో పార్టీలో చేరాలని హితవు పలికారు. వనపర్తి మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పడిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక సరికాదని వెంటనే పాలకవర్గాన్ని రద్దు చేయాలని కోరారు. రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన బాధితులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని లేకుంటే భారతీయ జనతా పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చిత్తారి ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఇఫ్తార్ విందు






**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ భామిని రఘుపతి :** శ్రీ చింత ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకి రంజాన్ మాసంలో ఎన్ గార్డెన్ సదాసిపేట యందు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనైనది ఈ యొక్క ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా పాటించే ఉపవాస దీక్షలు సహచరులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ యొక్క భగవంతుని ప్రార్థించాలని అన్నారు  ఇఫ్తార్ విందులో సాచర భావానికి పత్రికగా నిలుస్తాయని అన్నారు. కుల మతాల అతీతంగా అందరూ సాచర భావంతో మెలగాలని వారు కోరారు అదేవిధంగా నా యొక్క విజయానికి సహకరించిన  ప్రజలందరికీ ఆయన ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ప్రజలందరికీ రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో  శివరాజ్ పాటిల్,



మైనార్టీ మత పెద్దలు,అక్బర్ హుస్సేన్, అశ్వక్ హుస్సేన్, జలీల్, ఖలీల్, రియాజ్ భాయ్, కలీం పటేల్, రియాజ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో రంజాన్ పండుగ

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి బామిని రఘుపతి :**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా BRS రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్  ఆధ్వర్యంలో సుమారు 550 మందికి రంజాన్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి నిరంతరంగా పేద వాళ్ళందరికీ ఈ కిట్లు పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. అలాగే అందరు సంతోషంగా పండుగ జరుపుకోవాలని వారందరికీ ముందుగా రంజాన్ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన చింత గోపాల్, ex కో ఆప్షన్ నెంబర్ అక్బర్, టౌన్ ప్రెసిడెంట్ కామిల్, కౌన్సిలర్లు మోబిన్,నసీర్, శ్రీశైలం, వీరేశం, విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ జాతీయ గ్యారంటీ కార్డు పేదలకు వరం: డాక్టర్ వెంకటేశ్వర్లు





- నల్లగొండ ఎంపీగా రఘువీర్ రెడ్డిని గెలిపించి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలి
- రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల తరహాలో కేంద్రంలో ఐదు గ్యారంటీలు ఇవ్వడం అభినందనీయం
- ఏడాదికి పేద మహిళకు లక్ష రూపాయలు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం
- కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టో విప్లవత్మాకం దింతో దేశ ముఖచిత్రం మారే ఆస్కారం.
- రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం
- ఈ ఎన్నికల్లో అర్.టి.ఐ కార్యకర్తలు, మేధావులు విద్యావంతులు కాంగ్రెసును గెలిపించాలి..
- కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం అవుతుంది
- కాంగ్రెస్ తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 07:**

కాంగ్రెస్ మేనిఫెస్టో విప్లవాత్మకమని, దీంతో దేశముఖచిత్రమే మారుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. మిర్యాలగూడలో ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా గల ఆర్య సమాజ్ మందిర్ లో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి పేద మహిళకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం అనేది కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. జిల్లాకు నేతృత్వం వహిస్తున్న మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డి నీ గెలిపించుకోవాలని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెస్తే, జవహర్ లాల్ నెహ్రూ దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణం చేయగా, రాజీవ్ గాంధీ దేశానికి టెక్నాలజీ పరిచయం చేశారు. సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా,ఇదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం అభినందనీయం అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో అర్.టి.ఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే దేశంలో రా బో యే ం ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు.

కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు అర్.టి.ఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుడు గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, అర్.టి.ఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే అర్.టి.ఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రామ్ చంద్ర రెడ్డి, యమ్.డి. ఖలీం, చిత్రం శ్రీనివాస్, మహేశ్వరం సతీష్ కుమార్, వై. హేమలత, మూల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# తండ్రి అని చెప్పుకోలేని వారికి.. నా ఆస్తి కావాలా?

- అడ్వకేట్‌పై పెద్ద భార్య కుటుంబం దాడి
- నాకు న్యాయం చేయండి అంటూ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన అడ్వకేట్... ప్రతాప్ రాయి

**నాగర్ కర్నూల్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 7:**

కన్న తండ్రిని అని కూడా చెప్పుకోలేని వారికి నా ఆస్తి కావాలా అని సీనియర్ అడ్వకేట్ ప్రతాప్ రాయి ఆవేదనకు మీడియా సమావేశంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలంలో క్రిస్టియన్ కాలంలో నివాసముంటున్న సీనియర్ అడ్వకేట్ పెరిగే ప్రతాప్ రాయి ఇంటిపై తన పెద్ద భార్య కుమారుడు పెరికే విక్రమ్ రాయి తో సహా వారి కుటుంబం మొత్తం దారికి ఎక్కించి ఇంట్లోకి నేరుగా చొరబడి ప్రధాన గేట్లు కొట్టి దుర్భాషలాడాడని అడ్వకేట్ ప్రతాప్ రాయి ఆవేదంతో తెలిపాడు. తన పూర్వీకుల ద్వారా చందవలసిన ఇల్లు భూమి బాగా పరిష్కారం కొరకు కోర్టులో కేసు పెట్టడం జరిగిందన్నారు. గతంలో పెద్ద భార్య కుమారుడైన విక్రమ్ రాయి నాపై పలుమార్లు ఆస్తి తగాదాల కోసం గొడవలకు దిగారు తన ప్రవర్తన బాగోలేదని కోర్టును ఆశ్రయించడం వచ్చిందని తెలిపారు. గత నెల 29వ తేదీన ఈస్టర్ పండుగ రోజున నా చిన్న భార్య కవితలు పలుమార్లు పేరుతో దూషిస్తూ అసభ్యకరమైన పాదాజాలంతో మాట్లాడడం జరిగిందన్నారు. పెద్ద భార్య కుమారుడు విక్రమ్ రాయి తన పెళ్లి పత్రికలో తండ్రి పేర్లు కూడా చెప్పుకోలేని వారికి నా తో ఏం పనిని ప్రశ్నించారు. దాడికి ఎక్కించిన వారిని కఠినంగా శిక్షించాలని కులం పేరుతో దూషిస్తున్న వారిని చట్టపరంగా అట్రాసిటీ కేసు నమోదు పెట్టాలని పోలీసులను ఆశ్రయించడం జరిగిందని ఆయన నాకు న్యాయం చేయాలని భావోద్వేగంతో తెలిపారు.





# బిజెపి విజయ సంకల్పయాత్ర

**వేములపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 07 :**

భారత జనతా పార్టీ ఉమ్మడి వేములపల్లి మండల సమావేశం బుగ్గబావిగుడెం శ్రీ రామ్ ఫంక్షనల్లో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి బి.జే.పీ పార్టీ నల్గొండ యమ్.పి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగ వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత, ఎడ్ల రమేష్, చలమల సీతారాం రెడ్డి, జివాజి సత్యనారాయణ, వేములపల్లి మండల అధ్యక్షులు చిర్ర సాంబమూర్తి యాదవ్, మాడుగులపల్లి మండల అధ్యక్షులు బొమ్మ కంటి నరసింహ, మహిళా మోర్చా అధ్యక్షురాలు పందిరి భాగ్యమ్మ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మన వంతుగా జంతువులకు నీరు ఆహారం అందిద్దాం

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**
జంతువులపై క్రూరత్వాన్ని నిరోధించడానికి ఏర్పాటైన జీహెచ్ఎస్పీసీఏ అధ్వర్యంలో సికింద్రాబాద్, సింది కాలనీలోని జైన్ మందిర్ లో అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నగరంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, జంతు ప్రేమికులు పాల్గొని తమ యొక్క అముల్యమైన సలహాలు, సూచనలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన తీర్థ్ సుందర్ మహారాజు మాట్లాడుతూ జంతువులను కూడా తమలాగే జీవులుగా పరిగణించి వాటిపై ప్రేమను చూపాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ జంతు పరిరక్షణ సంస్థ సలహా దారు మహిప్ జైన్ మాట్లాడుతూ మూగ జీవాల పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. మానవుల వలె వాటికి కూడా జీవించే హక్కు ఉందని తెలిపారు. దాహం, ఆకలి అని పశుపక్ష్యాదులు అడగలేవని వాటికి మన వంతు కర్తవ్యంగా ఆహారం, నీరు కల్పించాలని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో త్వరలో హైదరాబాద్ లో మూగ జీవాలకు వైద్య సహాయం అందించడం కోసం అత్యాధునిక యంత్ర పరికరాలతో హాస్పిటల్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ హాస్పిటల్ నిర్మాణం కోసం పీపుల్స్ ఫర్ అనిమల్ సంస్థ చైర్మన్ మేనకా గాంధీ హైదరాబాద్ లో 550గజాల స్థలం కేటాయించారని పేర్కొన్నారు. ఈ స్థలంలోనే హాస్పిటల్ నిర్మాణం చేపట్టి అన్ని జీవాలకు ఉచితంగా వైద్య సహాయం, చికిత్సలు అందించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ లో అక్రమంగా తరలిస్తున్న 10ఒంటెలను గుర్తించి అసిఫ్ నగర్ పీఎస్ లో పిర్యాదు చేయడంతో పాటు కోర్టు ఆదేశాల ప్రకారం రాజస్థాన్ లోని మహావీర్ కామెల్ సంచూరికి తరలించినట్లు మహిప్ జైన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అనిమల్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు గిరీష్ శా, ప్రముఖ నటుడు అశోక్ కుమార్, అద్యక్షుడు దినేష్ అంచాలియ, వ్యవస్థాపక కార్యదర్శి సురేందర్ బండారి, కోశాధికారి జోషి, సమన్వయ కర్త సౌధర్మ్ బండారి, పశువైద్యుడు డా. విశ్వ చైతన్య పాల్గొన్నారు.



# జీవన సమరం!

బాలారిష్టాలు అనుభవలేమి చేష్టలు
బతుకు జ్ఞానం లేని అడుగుజాడలు
చదువుసంధ్యలు ఉపాధి వేటలు
బతుకు పోరులో మార్గాన్వేషణలు
యుక్త వయసు.సమాలోచనలు
ఆపై పెళ్లి కోసం దోబూచులాటలు!
అది సుఖాంతమయిందో! లేదో!!
సంతానానికై చిఱు ఆశల ప్రయాసలు!
అన్నప్రాసనాలు అక్షరాభ్యాసాలు!
పిల్లల పెంపకంపై ఆరాటపోరాటాలు!
చదువులమ్మ ఒడిలో దాగుడుమూతలు!
విద్యాపరిపక్వతకై పరుగు పందాలు!
ఉపాధి కోసం జేగంటల కైమోడ్పులు!
ఉజ్వల భవితకై ఆర్భాటాల నిట్టూర్పులు!
సురక్షిత జీవనానికి సమాలోచనల పర్వాలు!
సరిజోడికోసం అన్వేషణలు!
సుముహూర్తానికై నిరీక్షణలు!
ఫలవంతం దిశగా తొలి అడుగులు!
ఆస్తులు అంతస్థులు ఖజానాల నజరానాలు!
విదేశీయాన మోజులు సిరిసంపదల
పోగుకై సమాయత్తాలు!
శ్రమజీవనంతో ప్రమాణాల ప్రయాణాలు!
సపరివారంతో విందులు వినోదాలు!
కుటుంబ నేపథ్యం సంబరాలు ఆడంబరాలు!
బాజాలు, భజంత్రీలు సన్నాయి మేళాలు!
కీర్తికాంక్షల శుభకామనల స్తోత్రాలు!
షష్ఠిపూర్తి మహోత్సవం సన్నాహాలు!
యోగక్షేమాలు సత్కాలక్షేపాలు!
నడివయసులోనూ అనుబంధాల భారాలు!
వెరసి.. ఇక విరామకాలం సంధివేళలు!
ఆరోగ్య జీవన సూత్ర పారాయణాలు!
ఆపై వృద్ధాప్య ఛాయల క్రీనీడలు!
ఒంటరితనంతో విడదీయలేని చిక్కుముళ్లు!
అనారోగ్యం అంచుల లోగిళ్ళు!
ఎవరో వస్తారని ఏదో చేస్తారని గంపెడాశతో
ఓదార్పుకోసం ప్రతిక్షణం ఎదురుచూపులు!
ఆయాస ప్రయాసాల నడుమ తుది శ్వాసలు!
అసలు వృద్ధాప్య జీవనమే ఓ మజిలీ!
చివరకు మనిషి
జీవనం ఓ.. ఛత్రం!!



– పరాంకుశం
రఘు నారాయణ
తొర్రూరు,
మహబూబాబాద్
చరవాణి:
9949749987

# మిషన్ భగీరథ నీటిని ప్రతిరోజు సరఫరా చేయాలి



■ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన శశిధర్ రెడ్డి


**మొల్కపట్నం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 07:**
వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో వేసవికాలం దృష్ట్యా తీవ్ర త్రాగు నీటి ఎద్దడి ఉండడం వలన గ్రామంలో త్రాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రజలు తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సక్రమంగా సరఫరా చేయడం లేదు. మూడు రోజుల నుండి ఏడు రోజులకు ఒకసారి నీటి విడుదల చేస్తున్నారు. దీంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈరోజు మొలక పట్నం గ్రామంలో గ్రామస్తులతో కలిసి వైస్ ఎం.పీ.పీ పాదురు గోవర్ధన శశిధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఏప్రిల్, మే ఈ రెండు నెలలు రోజువారీగా మిషన్ భగీరథ నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామానికి నీటిని సరఫరా చేసే పైపులైన్‌కు నిప్పు పెట్టిన అగంతకులు

■ పైపు వైరు స్టాటర్ దగ్ధం
■ విచారణ చేస్తున్న పోలీస్ డిపార్ట్మెంట్
■ అందాదా రెండు లక్షల ఆస్తి నష్టం

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ ఏప్రిల్ 7:**
ఈ సంవత్సరం వానకాల సీజన్లో వర్షాలు సరిగా పడక బోర్లు బావులు నీరు అడుగుంటి పోవడంతో ఈ సంవత్సరం ఎండాకాలం లో నీటి కొరత మన్నెవారిపల్లి గ్రామానికి త్రివంగ ఉంటుందనే భావనతో ముందుగా గ్రహించి గ్రామానికి నీటి సమస్య ఉండకూడదని గన్నర్లకుంట బావి నుండి నీటిని తీసుకొచ్చి గ్రామంలో ఉన్న రెండు పెద్ద ట్యాంకులకు నింపి నీటిని సరఫరా చేయాలనే సంకల్పంతో గత నెల నుండి పైప్ లైన్ పనులు నిర్వహిస్తూ...నీటిని తీసుకొచ్చి ట్యాంకులో పోయడం జరిగింది. నిన్న మిట్ట మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో గన్నర్లకుంట బావి ఉన్న ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం జరిగింది. నిప్పు దాటికి గ్రామపంచాయతీ కి సంబంధించిన వైర్లు. షాటర్. పైప్ లైన్లు మొత్తం కాలిపోవడం జరిగింది. ఈ సమాచారాన్ని మన్నేవారి పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఎమ్ రాజశేఖర్ నిప్పు పెట్టిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని సిద్దాపూర్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు పెట్టడం ద్వారా పోలీస్ స్టేషన్ నుంచి ఈరోజు పోలీసులు గన్నర్లకుంట బావి దగ్గర వచ్చి విచారణ చేపట్టడం జరిగినది.





# సామాజిక చైతన్యంలో కళాకారులది కీలక పాత్ర

■ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 07:**
సాంస్కృతిక పునరుజ్జీవనం నుండి మొదలుకొని నేటి సమాజం వరకు అనేక మార్పులకు కలా రంగమే దోహద పడిందని, వంద మాటల కన్నా ఒక పాట ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడలోని ఐ.యమ్.ఏ హాల్లో నిర్వహించిన సినీ స్వరాభిషేకానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ మాట్లాడుతూ పాటలు ఒక సామాజిక మార్పునకే కాక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పాట పాడడం అనేది ఒక గొప్ప వరంలా కళాకారులు భావించాలని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ జలంధర్ రెడ్డి, మర్రి ఎలియాస్, వెంకన్న గౌడ్, కార్యక్రమ నిర్వహకులు శ్రీనివాస చారి, కందుకూరి సుదర్శన్, సత్యనారాయణ చారి, ఏలే సత్యనారాయణ, సరస్వతి, మౌనిక, విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య, సమూహ రైటర్స్ ఫోరం కస్తూరి ప్రభాకర్, కొండల్ రెడ్డి, దాసరి రమణ, వాకర్ అసోసియేషన్ లక్ష్మయ్య, వంగాల సైదాచారి, ట్రాక్ నిర్వాహకులు సత్య పైళ్ల తదితరులు పాల్గొన్నారు.